ప్రజాశక్తి
శుక్రవారం 18 అక్టోబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





సమిష్టి కృషితో విపత్తును ఎదుర్కొన్నాం..

ప్రజాశక్తి-నెల్లూరు :నగర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల సమిష్టి కృషితో సమర్ధవంతంగా సహాయక చర్యలను చేపట్టామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. అన్ని విభాగాల అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ ను నిర్వహించి మాట్లాడారు. నిబద్ధత పాటించిన అధికారులు, సిబ్బంది సేవలను అభినందించారు. గత మూడురోజులుగా నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో సహాయక చర్యల్లో పాల్గొని జనజీవనానికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ విపత్తును ధీటుగా ఎదుర్కొన్నామని కమిషనర్ ప్రశంసించారు.



లైసెన్స్‌దారులకు తమ్ముళ్ల బెదిరింపులు..!

రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం షాపుల కోసం 2024-26 సంవత్సరానికి సంబంధించిన టెండర్లు ప్రక్రియదాటి షాపులు కేటాయింపులు జరిగాయి. జిల్లా వ్యాపితంగా 182 షాపుల్లో దాదాపు 90 శాతం వరకు ప్రారంభించినట్లు తెలిసింది. షాపుల కోసం అధికారపార్టీ నేతలు ప్రయత్నాలు చేశారు. డ్రా పద్ధతి పాటించడంతో కొత్తవారికి షాపులు దక్కాయి. ఈ సమయంలో షాపులు తమవారికి ఇవ్వాలంటూ అధికారపార్టీ నేతలు యజమానులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. సంవత్సరానికి రూ.15 నుంచి రూ.20 లక్షలు చెల్లిస్తామని బేరాలు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు షాపు లైసెన్స్‌లే తమకు ఇవ్వాలంటూ బేరాలు చేస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ మాట వినకుండా షాపులు మరొకరికి ఇచ్చినా, మద్యం దుకాణాలు పెట్టడానికి షాపులు దక్కనీయడం లేదని తెలుస్తోంది. పూర్తి స్థాయిలో షాపులు ఇంకా తెరుచుకోలేదు. మా ఇళ్లమధ్య షాపులొద్దంటూ కొన్నిచోట్ల మహిళలు ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వ నూతన మద్యం పాలసీ అధికారపార్టీ నేతలకు అనువుగా మార్చుకుంటున్నారనే ప్రచారం సాగుతోంది..

- ◆షాపులు.. లైసెన్స్‌లు.. అమ్మకాలు..
- ◆పూర్తిగా తెరుచుకోని మద్యం దుకాణాలు
- ◆జనావాసాల్లో వద్దంటూ ఆందోళనలు



నరుకూరు సెంటర్‌లో మద్యం షాపును తొలగించాలని నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, ప్రజలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ కొత్తగా ఏమీ కనిపించడం లేదు. గతంలో ప్రభుత్వం నడిపిన షాపులను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టారు. ఇందులో ఆదాయం కోసం అధికారపార్టీనేతలు సామదాన దండోపాయాలు ప్రయోగిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. జిల్లా వ్యాపితంగా 182 షాపుల కోసం జిల్లా వ్యాపితంగా భారీగా దరఖాస్తులు స్వీకరించారు. .ఒక్కో ధరఖాస్తు రూ.2 లక్షలు చెల్లించారు. ఇందుకోసం జిల్లా వ్యాపితంగా 3800 దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వానికి రూ.76 కోట్లు ఆదాయం వచ్చింది. 2024-26 సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల షాపులుంటాయి. ఒక్కో షాపు కోసం 20 నుంచి 38 మంది దరఖాస్తులు చేశారు. ఇందులో అత్యధిక మంది అధికారపార్టీనేతలే. తమ పార్టీ నేతలకు షాపులు రావాలనే ఉద్దేశంతో మంత్రి నారాయణ ఏకంగా రూ.2 కోట్లు చెల్లించి, 100 మంది చేత దరఖాస్తులు చేయించారు. కస్తూర్బా కళాక్షేత్రంలో డ్రా తీశారు. కొందరిని అనుకొని అదృష్టం వరించింది. ఒక్క దరఖాస్తు వేసిన వారికి షాపులు వచ్చాయి. కొందరు తమ భార్యల పేరుతోనూ దరఖాస్తులు చేశారు. 182 షాపులకు డ్రా ద్వారా లైసెన్సులు ఇచ్చారు. ఇక్కడే సమస్య మొదలైంది. కొత్తవారికి షాపులు వచ్చిన చోట తమకు అవే ఇవ్వాలని అధికారపార్టీనేతలు ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం. మాకు షాపు ఇస్తే ఏడాదికి రూ.15 లక్షలు ఇస్తామంటూ కొందరు బేరాలు పెడుతున్నారని తెలిసింది. ఇప్పటికే కొందరు షాపులు పెట్టుకోడానికి అవసరమైన డబ్బుల్లేక, అమ్మకాలు చేసినట్లు తెలిసింది. మరికొందరు షాపు లైసెన్స్ మాకిస్తే మీకు రూ.30 లక్షలు చెల్లిస్తామంటూ రెండేళ్లకు ఒప్పందాలు చేసినట్లు సమాచారం. షాపులు దక్కించుకున్న వారు ప్రభుత్వానికి ఒక్కో ఏడాది రూ.55 లక్షల నుంచి 93.50 లక్షల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ప్రభుత్వానికి వచ్చే అదాయం. కొందరికి డ్రా ద్వార షాపులు దక్కినా ఇంత పెద్దమొత్తంలో నగదు చెల్లించే అవకాశం లేకపోవడంతో బయట వ్యక్తులకు అమ్ముకుంటున్నారు. దీనికి అధికారపార్టీకి చెందిన కొందరు నేతలు అడ్డం పడుతున్నారని తెలిసింది. తమకు తెలియకుండా షాపు మరొకరికి అమ్మితే షాపు పెట్టడానికి దుకాణం ఉండదు. నడపలేవంటూ కొందరు బెదిరింపులకు దిగుతున్నట్లు తెలిసింది. ఇప్పటికీ కొందరికి షాపులు పెట్టడానికి షాపులు దొరకలేదు.

షాపు ఇస్తే మాకే ఇవ్వాలి ..!

రాష్ట్ర ప్రభుత్వ మద్యం షాపుల కోసం అధికారపార్టీ నేతలు, మద్యం వ్యాపారులు భారీగా దరఖాస్తులు చేసిన విషయం తెలిసిందే. జిల్లాలోని ఏనిమిది నియోజకవర్గాల పరిధిలో 182 షాపులున్నాయి. సర్వేపల్లి, నెల్లూరు నగరం, రూరల్, కోవూరు, కందుకూరు, కావలి, ఒక్కటేమిటి అన్ని నియోజకవర్గాల్లో కొత్తవారికి అవకాశం దక్కింది. షాపులు దక్కించుకున్నవారు నెల్లూరు నగరంలో 2024-25లో 85 లక్షలు, 2025-26లో రూ.93.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. నెల్లూరు రూరల్‌లో తొలి ఏడాది రూ.55 లక్షలు, రెండో ఏడాది రూ. 60.50 లక్షలు చెల్లించాలి. వెంకటాచలంలో తొలి ఏడాది రూ.65 లక్షలు, రెండో ఏడాది రూ.71.50 లక్షలు, మనుబోలు, జలదంకి, బోగోలు, అల్లూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చి, సంగం, దుత్తలూరు, మర్రిపాడు, వింజమూరు, కలిగిరి, వికెపాడు, కొండాపురం, కలువాయి, చేజర్ల, సైదాపురం, లింగసముద్రం, గుడ్లూరు, వలేటివారిపాళెం, ఆత్మకూరు, మండలాల్లో తొలి ఏడాది రూ.55 లక్షలు, రెండో ఏడాది రూ.60.50 లక్షలు చెల్లించాలి. కావలి మున్సిపాల్టీ, కావలి రూరల్‌లో తొలి ఏడాది రూ.65 లక్షలు, రెండో ఏడాది రూ. 71.50 లక్షలు చెల్లించాలి. కోవూరులో తొలి ఏడాది రూ. 85 లక్షలు, రెండో ఏడాది రూ. 93.50 లక్షలు చెల్లించాలి. ఇప్పుడు ఈ మొత్తం చెల్లించలేని కొందరు యజమానులు షాపులు బయట వ్యక్తులకు అమ్ము కుంటున్నారు. సర్వేపల్లి నియోజవర్గంలోని మనుబోలు 41 షాపు యజమాని వెంకటేశ్వర్లుకు లైసెన్స్ వచ్చింది. దీనిని బయట వ్యక్తులకు అమ్మకానికి పెట్టినట్లు తెలిసింది. ఇస్తే తమకే ఇవ్వాలని లేదంటూ షాపు పెట్టనివ్వమంటూ కొందరు అధికారపార్టీనేతలు దౌర్జన్యానికి దిగినట్లు తెలిసింది. నెల్లూరు నగరంలోని 2వ షాపు విషయంలోనూ ఇదే తంతు జరిగినట్లు సమాచారం. ఎక్కువ షాపుల్లో అధికారపార్టీనేతలు బెదిరింపులు దిగుతున్నట్లు తెలిసింది. అధికారపార్టీనేతలను కాదని షాపు నడపలేక కొందరు ఇచ్చేస్తుండగా, మరికొందరు మౌనంగా ఉన్నారు. ఎక్సైజ్ అధికారులు మాత్రం ఇది తమకు సంబంధం లేని విషయమంటూ కొట్టిపారేస్తున్నారు. మద్యంద్వార వచ్చే ఆదాయంపై అధికారపార్టీనేతలు కన్నేసినట్లు తెలిసింది. ఏం జరుగుతుందో చూడాలి..

మద్యం షాపును తొలగించాలి : సిపిఎం

తోటపల్లిగూడూరు :నరుకురులో షాపును తొలగించాలని సిపిఎం నాయకులు మా రుబో యిన రాజా డిమాండ్ చేశారు. మద్యం దు కాణం ఏర్పాటును వ్యతిరేకిస్తూ గురువారం సిపిఎం మూడో రోజు ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల మ ధ్య మద్యం షాపును ఏర్పాటు చేయడం తగదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇదే ప్రాం తంలో మద్యం దుకాణం ఏర్పాటు చేసిందని, దీంతో గ త ఐదేళ్ల కాలం మందుబాబులు చేసే ఆగడాలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. మద్యం దుకాణం ఏర్పాటుకును నిరసిస్తూ మహిళలు,సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎతుక్తన నాదాలు చేశారు. సిపిఎం నేతలు, కార్యక ర్తలు, మహిళలు పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతి

నెల్లూరు :నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో మేస్త్రీలుగా విధులు నిర్వహిస్తున్న నలుగురుకి హెల్త్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతులు పొందారు. కార్పోరేషన్ కమిషనర్ సూర్యతేజ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

టాబ్లెట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలో సీజన్ వ్యాధులు రాకుండా మందస్తు జాగ్రత్తలు తీసుకునే విధంగా గుడ్లూరు మండలం పోట్లూరులో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఫ్లోరిన్ టాబ్లెట్లు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. గురువారం చేపట్టిన ఈ కార్యక్రమం మండలంలో ప్రతి గ్రామం తిరిగి ఇంటింటికి క్లోరిన్ టాబ్లెట్లు పంపిణీ చేయాలని ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు ఆదేశించారు.డాక్టర్ మారుతీ రావు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

సిపిఎం నగర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు : అక్టోబర్ 20,21వ తేదీల్లో నగరంలోని విజిలి కళ్యాణ మండపంలో జరిగే సిపిఎం నగర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ 15వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ గడచిన మూడేళ్లలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించామన్నారు. టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని, నాసిరకంగా నిర్మిస్తున్న జగనన్న ఇళ్లకు బదులు ప్రతిష్టాత్మకంగా నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. గడచిన మూడేళ్లలో నిర్వహించిన ప్రజా ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు ఉద్యమాలకు రూపొందించేందుకు జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. అక్టోబర్ 21వ తేదీ సాయంత్రం 4 గంటలకు పూలే బొమ్మ సెంటర్ నుండి జరిగే భారీ ప్రదర్శన,అనంతరం బాలాజీ నగర్ మెయిన్ రోడ్ సెంటర్ నందు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి సూర్యనారాయణ మాట్లాడుతూ బాలాజీ నగర్ కాలువ కట్టలపై నివసించే ప్రజలకు శాశ్వతమైన ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. శాఖ కార్యదర్శి అల్లంపాటి శ్రీనివాసులురెడ్డి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు కెవి రమణ రెడ్డి ,ఎస్ సుబ్బయ్య ,శాఖ సభ్యులు మల్లి ,హరి, మహేష్, ప్రభాకర్, బాలాజీసింగ్, తిరుపతి జగదీష్ ఉన్నారు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

త్వరలో నాలుగు ఇసుక రీచ్‌లు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో త్వరలో నాలుగు ఇసుక ఓపెన్ రీచ్‌లు ప్రారంభించడానికి చర్యలు తీసు కుంటామన్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం నగర నియోజకవర్గ పరిధిలోని పెన్నా నది ఎదమవైపున ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయడానికి మంత్రి పి.నారాయణ, కలెక్టర్ ఓఆనంద్ పరిశీలించారు. జిల్లాలో రాబోయే సోమవారం నాటికి ఇసుక ధరలు సాధారణ స్థితికి చేరుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో పి కె పాడు, మినగల్లు, ఇసుకపల్లి, పల్లిపాడు ఇసుక రీచ్లలో కూలీల ఖర్చులు , లోడింగ్ చార్జీలు, రవాణా చార్జీలు తదితర పనులు చేయుటకు దాఖలైన టెండర్ల పరిశీలించారు.



నారుమళ్లు మునక..!

638 హెక్టార్లలో పంట నష్టం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని 11 మండలాల్లో నారుమళ్లు, పొగాకు, వేరుశనగ పంటలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. జిల్లా వ్యాపితంగా 638 హెక్టార్లలో నారుమళ్లు పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనాలుతయారు చేశారు. వరి 288 హెక్టార్లు, పొగాకు 50 హెక్టార్లు, వేరుశనగ 10 హెక్టార్లు, పెసర 133 హెక్టార్లు, నారుమళ్లు దెబ్బతిన్నట్లు వ్యవసాయాధికారులు తేల్చారు. ఆర్‌అండ్‌బి, మున్సిపాలిటీకి చెందిన రోడ్లకు సంబంధించి రూ. 5.50 కోట్ల మేర నష్టం జరిగింది.ఈ ఏడాది తొలిసారి జిల్లాలో వర్షాలు కురిశాయి. ఇప్పటి వరకూ ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. కేవలం మూడు రోజులు కురిసిన వర్షాలకు భూగర్భ జలాలు పెరిగాయి. పెన్నా, బొగ్గేపేరు, బుడమేరు నదులకు కాస్త నీరు చేరింది. ఒకవేళ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసి ఉంటే జిల్లా రైతులకు అపార నష్టం జరిగేది. ఈ భారీ వర్షాల వల్ల కేవలం కొద్దిపాటు రోడ్లు, 630 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారు. గురువారం ఉదయం నుంచే వర్షం నిలిచిపోయింది. తుపాన్ గండం తప్పడంతో ప్రజలు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు.



కందుకూరు ప్రాంతంలో నారుమళ్లలో నిలిచిన వర్షపునీరు

సమాచార హక్కు చట్టంపై అవగాహన


ప్రజాశక్తి -వలేటివారిపాలెం :వలేటివారిపాలెం, పోలినేనిపాలెం, శామీర్ పాలెం గ్రామం రైతు సేవా కేంద్రాల్లో సమాచార హక్కు చట్టం - 2005పై మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన అవగాహన జరిగింది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం - 2005 నుంచి అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరు తమకు కావాల్సిన సమాచారాన్ని పొందొచ్చున్నారు వలేటివారిపాలెం మండలంలోని శామీర్ పాలెం మరియు పోలినేనిపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. పోలినేని పాలెం గ్రామ సర్పంచ్ అనుములు అమరేశ్వరి, వ్యవసాయ ఉద్యానవన సహాయకులు వై ప్రభు, సురేష్, ఆఫ్రీన్ ఉన్నారు.



తాటిపర్తి రోడ్డులో భారీ గండి

పూడ్చాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి -నెల్లూరు :రూరల్ మండలం సౌత్ మో పూరు గ్రామం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రామయ్య చెరువు కలుజు వద్ద రోడ్డుకు గండి పడిందని, జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి ఆ గండిని పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం రూరల్ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సిపిఎం మండల కమిటీ కార్యదర్శి ఆలూరు తిరుపాలుఒక ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాల కారణంగా నెల్లూరు తాటిపర్తి రోడ్డుకు లోతైన గండి పడిందన్నారు. దీంతో మార్గం నుంచి ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేయాలని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఇటీవల నెల్లూరు -తాటిపర్తి రోడ్డు పనులు జరుగుతున్నాయని, ప్రస్తుతం గండిపడిన చోట రోడ్డుకు కల్వర్టు నిర్మించడం వల్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కల్వర్టు పనులు ఇంతవరకు ప్రారంభిం చకపోవడంతో రామయ్య చెరువు కలుజు నుంచి మూల వాగులోకి వెళ్లే నీరు రోడ్డుపైన ప్రవహిస్తుండటంతో రహదారీ పూర్తిగా దెబ్బతిన గండిపడిందన్నారు. మండలానికి ప్రధాన రహదారి అయిన తాడిపర్తి రోడ్డుపై ప్రయాణించే వారందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రోడ్డుకు పడ్డ గండికి మరమ్మతులు చేపట్టాలన్నారు. కల్వర్టు నిర్మించి మండల ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తేవాలని కోరారు.



చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు దళిత వాడలో నివాసముంటున్న దగ్గుమాటి పాపయ్య ఇంట్లో దొంగలు పడి సూట్ కేసు ఇతర వస్తువులు చోరీ చేసినట్లు బాధితుడు గుడ్లూరు పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. సూట్ కేసులో 3,000 నగదు విలువైన వస్తువులు పోయినట్లు బాధితుడు ఫిర్యాదు లో పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరావు తెలిపారు.

అర్హులందరికీ ఉద్యోగోన్నతి కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :సచివాలయ ఎఎన్ఎం గ్రేడ్ త్రీ ఉద్యోగోన్నతుల జాబితాలో తప్పులు దొర్లాయని, వాటిని సరిచేసి అర్హత కలిగిన అందరికీ న్యాయం ఉద్యోగోన్నతి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎపి హంస జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ డాక్టరు ఎం.పెంచలయ్యను కలిసి కోరారు..ఆ సంఘం అధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు, ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ బి. కమల్ కిరణ్ ,ఏపీ హంస సెక్రటరీ సుకన్య, జాయింట్ సెక్రెటరీ చాముండేశ్వరి ఉన్నారు.

22 నుంచి 'ఆధార్' క్యాంప్‌లు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘంలో ఈనెల 22 నుండి 25 వరకు ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నటు కమిషనర్ కె అనూష తెలిపారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రకాశం కలెక్టర్‌ను కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు :ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.

'నారాయణ'లో బాడీ హెల్త్ చెకప్ వైద్యసేవలు

ప్రజాశక్తి-నెల్లూరు

నారాయణ వైద్యశాలలో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేకమైన రాయితీలతో సుమారు రూ.12 వేలు విలువ చేసే హెరీల్ బాడీ హెల్త్‌చెకప్‌ను కేవలం రూ.4,999లకే చేస్తున్నట్లు ఆ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి.హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నారాయణ వైద్యశాలలో రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టరు పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి జన్మదిన వేడుకలను నారాయణ వైద్య విద్యా సంస్థల సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పొంగూరు రమాదేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి.హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పొంగూరు రమాదేవి పుట్టిన రోజును పురస్కరించుకుని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా నారాయణ హెరీల్ బాడీ హెల్త్ చెకప్‌ను తమ వైద్యశాలలో ప్రారంభించామన్నారు. సుమారు రూ,12 వేలు ఖరీదు చేసే వైద్య పరీక్షలను కేవలం రూ.4999/-లకే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక జీవనశైలి, జంక్ఫుడ్, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం తదితర కారణాల వలన చిన్న వయస్సులోనే జబ్బుల బారిన పడుతున్నారన్నారు. 40 ఏళ్ల పైబడిన వారందరూ ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. హెల్త్ చెకప్ లోని పరీక్షల వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు. పి. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పొంగూరు రమాదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని వైద్యులు, సిబ్బందితో కలసి శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు. నారాయణ దంతవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు. అజయ్ రెజినాల్డ్, అకడమిక్ డీన్ డాక్టరు శివకుమార్, డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు అరుణ్కాంత్, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు. సతీష్, డావ ప్రభాకర్, ఆపరేషన్స్ హెడ్ రామారావు, మునిశంకర్, ఏజీఎం శేఖర్ రెడ్డి ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యులు

అధికారుల నిర్లక్ష్యం.. ఉప్పుటేరు నీరు వృథా..

ప్రజాశక్తి-కందుకూరు : జల వనరుల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల దిగువ ఉప్పుటేరు ఆనకట్ట నుంచి నీరు వధాగా పోతోంది. ఆ ఆనకట్ట వ్యవస్థకు కింద గుడ్లూరు ,ఉలవపాడు మండలాల్లో ఆరు సాగునీటి చెరువులు ఉన్నాయి. ఆ చెరువులకు 28 కిలోమీటర్ల పొడవున సప్లై ఛానల్ ద్వారా ఉప్పుటేడు నీటిని సరఫరా చేయాల్సి ఉంది. జల వనరుల శాఖ కందుకూరు సబ్ డివిజన్లో ఈ సప్లై ఛానల్ అతి పొడవైన నీటి సరఫరా కాలువ. అందువల్లనే భారీ వర్షాలు హెచ్చరిక వస్తే జలవనరుల శాఖ అధికారులు ముందుగా ఆ ఈ సప్లై ఛానల్ పై దష్టి సారించాల్సి ఉంది.. సబ్ డివిజన్‌లోని కరేడు ఆనకట్ట సప్లై ఛానల్ , ఎలికేరు ఆనకట్ట వ్యవస్థ నీటిని నిర్లక్ష్యం చేసినట్లుగానే జల వనరుల శాఖ కందుకూరు సెక్షన్ అధికారులు దిగువ ప్రాజెక్టు సప్లై ఛానల్ ను పట్టించుకోలేదు. భారీ వర్షాల వల్ల ఉప్పుటేరుకు వరద నీరు రావడంతో లింగసముద్రం మండలంలోని చిన్నపని వద్ద ఉన్న ఆనకట్ట వ్యవస్థ వద్ద బుధవారం ఉదయం సప్లై ఛానల్ కు నీరు వదిలారు. నీళ్ల వదిలిన కొన్ని గంటలకే గుడ్లూరు మండలంలోని మొగుళ్లూరు వద్ద సప్లై ఛానల్ కు గండి పడింది. దీంతో సప్లై ఛానల్ కు నీటి విడుదల నిలిపివేశారు. దిగువ ఉప్పుటేరు ప్రాజెక్టు సప్లై ఛానల్ లో గుడ్లూరు మండలంలోని మొగుళూరు చినలాటరీప ప్రాంతాల్లో తరచుగా గండ్లు పడుతుంటాయి.

బుధవారం సాయంత్రానికే మొగుళూరు వద్ద సప్లై ఛానల్ కు గండి పడినప్పటికీ జల వనరుల శాఖ కందుకూరి సెక్షన్ అధికారి సీతారామయ్య గురువారం ఉదయం వరకు అక్కడికి వెళ్లలేదు. యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూట్చడానికి ప్రయత్నం చేయలేదు. గురువారం సాయంత్రం వరకు గండ్లు పూడ్చడానికి ఇసుక బస్తాలు వేయలేదు. నీరంతా వధాగా పోయింది. దీనిపై ఫోన్‌లో ప్రజాశక్తి సీతారామయ్యను వివరణ కోరగా ఇసుక బస్తాలు దొరకలేదని చెప్పడం విడ్డూరంగపా ఉంది.



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : గడచిన ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని బడేవారిపాలెం, పోకూరు, శాఖవరం గ్రామాల్లో అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పలు అభివద్ధి పనులకుఎంఎల్ఎ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా గత ఐదేళ్లలో పంచాయతీ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గ్రామీణ ప్రాంతాలలో అభివద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఎంపిడిఒ కె నాగేంద్ర దేవ్, పంచాయతీరాజ్ డిఈఈ ఇ వెంకటేశ్వర్లు, ఏఈఈ ఎస్ శ్రీనివాసులు, ఉపాధి హామీ పథకం ఎపిడి బాబురావు, ఎపిఒ కె టి ఉమా మహేష్, విద్యుత్ శాఖ ఏఈఈ టి మధుబాబు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, టిడిపి నాయకులు పొడపాటి నరసింహం, తానికొండ సింహాద్రి, ముండ్లమూడి మాల్యాద్రి, ఉన్నం పాండురంగారావు, కొల్లా గోపి, సోమనేని తిరుమలరావు, ఉపాధి పథకం ఎఫ్ఏ లు కె శ్రీమన్నారాయణ ఉన్నారు.

ప్రజాశక్తి -లింగసముద్రం :మండలంలోని యర్రారెడ్డి పాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని వెంగళాపురంలో పల్లె పండుగ కార్యక్రమ ములో భాగంగా గురువారం అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు యర్రారెడ్డిపాలెం సర్పంచ్ డబ్బుగొట్టు మల్లికార్జున, ఎపిఒ సమీర్ బాషా, పంచాయితీ కార్యదర్శి ఎల్ లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజారపు మాలకొండయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జె స్రవంతి,టిఎ శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ యన్ నారాయణ,నాయకులు గొంగటి కిరణ్, లోమడ ప్రసాద్,రత్తయ్య, యన్ నారాయణ,యు.పెద్ద మాధవ ఉన్నారు.



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు నాయకులు

షరీఫ్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి -వెంకటాచలం :మండలంలోని కసుమూరు గ్రామానికి టిడిపి మైనారిటీ సేల్ మండల అధ్యక్షులు షేక్ షరీఫ్‌కు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి జహీరాభి మరణించింది. ఆమె భౌతికకాయానికి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురువారం నివాళులర్పించారు. షరీఫ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కందుకూరు డిఎస్‌పిగా బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నూతన డిఎస్పి విఎస్ బాలసుబ్రమణ్యం గురువారం బాధ్య తలు చేపట్టారు. ఎన్నికల సమయంలో డిఎస్‌పిగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాసరావు కొద్దిరోజుల కిందట బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను కందుకూరు డిఎస్‌పిగా నియమించారు. స్థానిక పోలీస్ అధికారులు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న డిఎస్‌పి విఎస్ బాలసుబ్రమణ్యం

ఎంఎల్‌ఎను కలిసిన డిఎస్‌పి : నియోజకవర్గ టిడి.పి కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు డిఎస్పి సిహెచ్.వి. బాల సుబ్రమణ్యం మర్యాదపూర్వకంగా కలిశారు .గురువారం డిఎస్‌గా బాలసుబ్రమణ్యం ఉద్యోగ బాద్యతలు తీసుకున్నారు.



ఎంఎల్‌ఏ 'ఇంటూరి'ని కలిసిన డిఎస్‌పి

ఆర్‌ఒ ప్లాంట్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి -లింగసముద్రం :మండలంలోని యర్రారెడ్డిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని ఊట్లవారిపాలెం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామంలో ఆరో ప్లాన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలో ఆరు లక్షల 50 వేల రూపాయలతో ఆరో మంజూరు చేయించారని టిడిపి నాయకులు రాజారపు మాలకొండయ్య చెప్పారు. సిసి రోడ్డు నకు భూమి పూజ చేశారు ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు, యర్రారెడ్డిపాలెం సర్పంచ్ డి మల్లిఖార్జున,సమీర్ బాషా పంచాయితీ కార్యదర్శి యల్. లక్ష్మీనారాయణ, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఉట్లపల్లి పెద్ద మాధవ ఉన్నారు.



ఆర్వోప్లాంట్‌కు భూమి పూజ చేస్తున్న దృశ్యం

పలుచోట్ల వాల్మీకి మహర్షి జయంతి

ప్రజాశక్తి-నెల్లూరు : కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వాల్మీకి మహర్షి జయంతినిఘనంగా నిర్వహించారు. తొలుత బిసి నాయకులు వెంట రాగా జ్యోతి ప్రజ్వలన అనంతరం మహర్షి వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ ఓ ఆనంద్ పూలమాలంకరణ చేశారు. అనంతరం కలెక్టర్ వాల్మీకి మహర్షి విశిష్టను వివరించారు. డి ఆర్ ఓ లవన్న, వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ బిసి నాయకులు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

ఎస్పి కార్యాలయంలో..వాల్మీకి మహర్షి స్ఫూర్తితో మానవతా విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలని ఎస్పి.జి. కృష్ణకాంత్ పిలుపు నిచ్చారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించార



వాల్మీకి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ మాట్లాడారు..తెలుగు విభాగాధిపతి డాక్టర్ కొమ్మనబోయిన సుజాత మహర్షి వాల్మీకి గురించి వివరించారు.

మున్సిపల్ కార్యాలయంలో.. మున్సిఫల్ కమిషనర్ అనుష కందుకూరు పురపాలక సంఘము కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని గురువారం నిర్వహించారు. మునిసిపల్ స్టాఫ్,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు పట్టణంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమంను నిర్వహించారు.వాల్మీకి సంఘం నాయకుల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం జరిగింది. వాల్మీకి నాయకులు నల్లబోతుల మురళి, జల్లి రంగస్వామి, ముతకని హనుమంతరావు, రమేష్, సజ్జల వెంకటేశ్వర్లు, కాకి మాలకొండయ్య ఉన్నారు.

గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

ప్రజాశక్తి-కోవూరు: గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం పల్లెలను ప్రగతి పథంలోకి తీసుకెళ్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో కోటి 18 లక్షల రూపాయల వ్యయంతో తలపెట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఖాళీ ఖజానాతో అధికారం చేపట్టి వీధి లైట్లకు కూడా నోచుకోని గ్రామ పంచాయతీలకు కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకునే స్థాయికి తీసుకెళ్లిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడు దేనన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తలపెట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల రూపు రేఖలే మారి పోతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 49 కోట్ల రూపాయలు నిధులు సాధించి బుచ్చిరెడ్డిపాలెం - ఊటుకూరు రోడ్డు విస్తరణకు మార్గం సుగమం చేసిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ప్రజానీకం తరుపున ఆమె ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ గంగా భవాని, తహశీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు గాదిరాజు అశోక్, అశోక్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, బాల రవి, మాజీ ఎంపిపి వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

కంది, మినుము పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : అల్పపీడనం ప్రభావంతో కొద్ది రోజులుగా కురుస్తోన్న అధిక వర్షాలకు లోనైన పలు పంటలను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ గురువారం సందర్శించారు. మండలంలో సుమారుగా 700 ఎకరాలలో మినుము పంట 350 ఎకరాలలో కంది పంట సాగు చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వర్షాల సమయంలో భూమిలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన మొక్కలు భూమిలో నుండి పోషకాలను సంగ్రహించే శక్తి కోల్పోయి మొక్కలు పసుపు రంగులోకి మారి చనిపోయే అవకాశం ఉంది కాబట్టి మొక్కలకు పిచికారీ రూపంలో పోషకాలను అందించాలని తెలిపారు. ఇందుకోసం ఒక లీటరు నీటికి 10 గ్రాముల 19:19:19 లేదా 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ (13-0-45) తోపాటు 3 గ్రాముల అన్నభేది, అర గ్రాము నిమ్మ ఉప్పు చొప్పున కలిపి మొక్కలపై పిచికారి చేసుకున్నట్లయితే పంటను కాపాడుకోవచ్చును అని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కూండ్ల చంద్రశేఖర్, కనసాని వెంకటేశ్వర్లు, రైతులు నల్లగొర్ల వెంగళరావు, రాయవరపు రత్నం, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-సంగం: స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో కలెక్టర్ ఆదేశాలతో మండల ప్రత్యేక అధికారి రమేష్ నాయక్ ఆకస్మిక వరదలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెన్నా తీర ప్రాంత గ్రామాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వరద ప్రభావంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నా నదికి రాబోయే ఆకస్మిక వరదల పట్ల మండలంలో అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు.పెన్నా పరివాహక గ్రామాల్లో వరద తాకిడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వరద ప్రభావం తో ఇబ్బందులకు గురయ్యే తొమ్మిది గ్రామాలను గుర్తించి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. వరదల వలన పొర్లు కట్టలు, చెరువులకు గండ్లు పడకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ సోమ్లా నాయక్, ఇరిగేషన్ ఎఇ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం రామమూర్తి పేటలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం పునరావాసం పొందుతున్న వరద బాధితులకు వలేటివారిపాలెం మండలం, శాఖవరం గ్రామం నివాసులు జి ప్రవీణ్ కుమార్ జయంతి సందర్భంగా వారి బావ గుడ్లూరు మండలం, అమ్మ వారి పాలెం నివాసులు అక్కిలగుంట. రమేష్ సహకారంతో దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు .ఆనంద్.కుమార్, సంస్థ సభ్యులు ఎంవిఎన్ ప్రసాదరావు, షేక్ ఖాదర్‌బాషా, ఏం.చంద్రశేఖర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. నేడు సంయుక్త సేవా సంస్థ ద్వారా వరద బాధితులకు దుప్పట్లు అందజేసిన దాతలను అభినందించారు.


దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

ఎంఆర్‌పి రేట్లతో మద్యం అమ్మకాలు జరపాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: నూతనంగా ప్రారంభమైన మద్యం షాపులలో ఎంఆర్‌పి రేట్లతో ప్రభుత్వ నిర్ణయించిన రేట్లకు అమ్మకాలు జరపాలని లేనిచో షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ సిఐ తన్నీరు లక్ష్మణ్ స్వామి హెచ్చరి ంచారు. గురువారం ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని 12 మద్యం షాపులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఉదయగిరిలో రెండు షాపులపై స్థానికులు అభ్యంతరాలు తెలిపారని వాటిని పరిశీలించి తగు చర్యలు చేపడతా మన్నారు. ప్రస్తుతానికి పట్టణంలో మూడు షాపులు ప్రారంభమయ్యాయని అభ్యంత ాలు తెలిపి రెండు షాపుల యజమానులు తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకొని మద్యం అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. మద్యం యాజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మించి విక్రయిస్తే అట్టి షాపులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు నిబంధన ప్రకారం మద్యం అమ్మకాలు జరపాలన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే ప్రొవిషన్ ఎక్సైజ్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.



పెన్నా పరివాహక ప్రాంతాలపై దృష్టి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పెన్నా పరివాహక ప్రాంతాలపై దృష్టి పెట్టాలని జెడ్‌పి సీఈఓ మోహన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో తుపాను ప్రభావిత పెన్నా పరివాహక సంబంధిత మండలప్రత్యేక అధికారిగా నియమించబడిన జెడ్‌పి సీఈఓమోహన్ రావు గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో జరుగుతున్న సహాయక, జాగ్రత్తల గురించి సమీక్షించారు. ప్రధానంగా సోమశిల ప్రాజెక్ట్ నుంచి పెద్ద ఎత్తున నీరు విడుదల జరిగినప్పుడు ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేకాధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. తహశీల్దారు, ఇరిగేషన్ ఏఈ, ఎస్ఐ ఒక టీంగా ఏర్పడి తీరం వెంబడి ఉన్న గ్రామాలను పర్యటించి ముంపు ప్రాంతాలను గుర్తించి జనావాసాల్లోకి నీరు చేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ, పంచాయతీరాజ్ విస్తరణాధికారి, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ ఇంజనీర్లు గ్రామ పంచాయతీలలో పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు, వర్షాలు తగ్గిన తరువాత పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలన్నారు. అనంతరం మండలంలోని అప్పారావుపాళెం పరిసర ప్రాంతాల్లో జెడ్‌పి సీఈఓ పర్యటించి ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. తాజాభోజనం, పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సూచించారు. చిన్న పిల్లలకు పాలు అందుబాటులో ఉంచాలని గ్రామ రెవెన్యూ సహాయకులు, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి టి రమణయ్య, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దారు సుధీర్, ఇరిగేషన్ ఏఈ రాజేష్, ఆర్ డబ్ల్యూయస్ ఏఈ సుదర్శన్, ఇతర అధికారులు ఉన్నారు.


మాట్లాడుతున్న జెడ్‌పి సిఇఒ

అభివృద్ధి పనులపై దృష్టిపెడతా:మంత్రి ఆనం

శక్తి వంచన లేకుండా కృషి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

గడిచిన మూడు నెలలుగా గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుకుంటూ, అప్పుల భారాన్ని భరిస్తూ... రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామని, ఇక నుంచి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు రూరల్, అనుసముద్రంపేట మండలాల పార్టీ ముఖ్య నాయకులతో విస్తతస్థాయి సమావేశం నిర్వహించిన మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఐదు నియోజకవర్గాలను సభ్యత్వ నమోదుకు ముఖ్యమంత్రి ఎంపిక చేసి అబ్జర్వర్లను నియమించారని,అందులో మన ఆత్మకూరు నియోజకవర్గం ఎంపిక కావడం మనందరికి గర్వకారణంగా చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి 100 రూపాయలు ఆన్లైన్ లో చెల్లించాలని, సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమానికి పార్టీ భరోసాగా ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సభ్యత్వాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆత్మకూరులో ఈ ఏడాది నుంచి బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఆత్మకూరు నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో ఆలయాల మరమ్మతులకు 5 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని, నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయాల అభివద్ధికి ముందుకు రావాలన్నారు. రూ.50 వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ.10వేలు ఈ నెల నుంచి మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులను మొదలుపెట్టనున్నామని, నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని చెప్పారు. మండలానికి ఒకటిన్నర కోటి రూపాయలు సీసీ రోడ్లకు ఉపాధి హామీ పనులు మంజూరయ్యాయని చెప్పారు. అదనంగా మరో ఒకటిన్నర కోటి రూపాయలు నిధులను కూడా మంజూరు చేయించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. రూ. 5 కోట్లతో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ షాప్ దుకాణాల్లో కూడా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఆత్మకూరులోని నారంపేట ఇండ స్ట్రియల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందులో స్థానిక యువత పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. తన అభ్యర్థన మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 50 గురుకులాలను మంజూరు చేశారని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు బుల్లెట్ రమణ,సుఖవాసి శ్రీనివాస్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

పల్లే పండుగతో గ్రామాలు అభివృద్ధి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పల్లెపండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కోవూరు నియోజకర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మైపాడు పడమటిపాలెంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాపులు, పెద్దలు గ్రామస్తులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా బంగారమ్మ తల్లి నూతన ఆలయానికి భూమి పూజా నిర్వహిం చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో పల్లెలన్నీ ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. పల్లె పండుగా కార్యక్రమాన్ని నియోజకవర్గంలో మొదటగా మైపాడు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.నాయకులందరు కలిసి కట్టుగా గ్రామ వం అభి. వృద్ధి కి పనిచేయన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రాష్ట్ర ప్రజ లకు అనందిచగలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. బంగార మ్మ తల్లి దేవాలయా నికి అన్ని విధాల తమ వంతు సహాయ సకాహరాలు అందిస్తా మన్నారు. కార్యక్రమంలో రాధా కృష్ణారెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి,రావెళ్ల వీరేంద్ర నాయుడు, మత్స్యకార నాయకులు పామంజి నరసింహ, చెంచు కిషోర్ బాబు, కనుపూరు సురేంద్ర, గుడి హరికుమార్ రెడ్డి, శ్రీహరికోట జయలక్ష్మి, సంగం వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

సింగనపల్లిలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలం సింగనపల్లి,కంప సముద్రం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి రామ్మోహన్ బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సాగులో ఉన్న వరి, మిరప పంటను పరిశీలించారు. ఎకరా వరి పంటకు కావలసిన 5సెంట్ల నారుమడిలో నాటే వారం రోజులు ముందు 1 కేజీ కార్బోఫ్యురాన్ 3కేజిల గుళికలు వేసుకున్నట్లయితే కాండం తొలుచుపురుగు, ఉల్లికోడు నాటిన నెల రోజులు రాకుండా కాపాడుకోవచ్చు. వరి నాటుకునే ముందు దుక్కిలో తప్ప కుండా 10 కేజీలు జింక్ సల్ఫేట్ వేసుకో వాలి. పై పాటుగాభాస్వరం ఎరువులు వేసు కోరాదు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

పలుచోట్ల వాల్మీకి మహర్షి జయంతి.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: వాల్మీకి జయంతి పండుగను గొప్ప హిందూ ఇతిహాసం రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతిగా జరుపుకుంటారని ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ అన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ సిబ్బందితో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ సాయిప్రసాద్, సిబ్బంది. ఉన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా తహశీల్దార్ స్వప్న వాల్మీకి మహర్షిచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవతా సందేశం ద్వారా వాల్మీకి మన నాగరికత సంస్కృతికి అమూల్యమైన వారసత్వ సంపదగా నిలిచిపోతారన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు అనిల్ కుమార్, ఆర్ఐ సాయికిరణ్, విఆర్ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు కోరిక మేరకు నెల్లూరు పట్టణంలో వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ వాల్మీకి భవన్ నిర్మాణానికి కృషి చేస్తామని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ పి. చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టర్ ఆఫీసులోని తిక్కన భవన్ లో కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన జరిగిన వాల్మీకి జయంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తొలుత వాల్మీకి చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం వాల్మీకి రామాయణం రాసిన మహానుభావులని వాల్మీకి జయంతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పండుగ ప్రకటించడం వాల్మీకి జయంతిని ప్రభుత్వపరంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం సంతోషదాయకమన్నారు.

పజాశక్తి-ఉదయగిరి: తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ ఎం.సుభద్ర, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల ఉదయగిరిలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి తహశీల్దార్ సుభద్ర, అసోసియేట్ డీన్ డాక్టర్ జి కష్ణారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆర్ ఐ జి సురేంద్ర, కార్యదర్శులు కార్యాలయం సిబ్బంది, డాక్టర్ జి రమేష్ ,డాక్టర్ దుర్గాప్రసాద్,సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ గోపికృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం: స్థానిక రెవెన్యూ కార్యాలయం లో తహశీల్దార్ వీర వసంతరావు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పరిపాలన అధికారి షేక్ మస్తాన్ గురువారం వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కంటే ప్రసాద్, టైపిస్ట్ శశి కళాధర్ శర్మ, మండల విస్తరణ అధికారి తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి రమణరావు, మండల కార్యాలయం ఆపరేటర్స్ చంద్రమౌళి శర్మ, జాకీర్, గ్రామ రెవెన్యూ సహాయకులు రామయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటితో అవస్థలు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీలోని గిరిజన కాలనీలో నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు గిరిజన కాలనీలో ఎక్కడి నీరు అక్కడే నిలిచి పోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీడీపి నాయకుడు పి సుబ్బరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గిరిజన కాలనీలో సొంత నిధులతో జెసిబి సహాయంతో కాలనీ చుట్టూ చేరిన వర్షపు నీరు, కాలువలకు అడ్డు పడ్డ పిచ్చి చెట్లను తొలగించామని తెలిపారు.




కావలి డివిజన్‌లో వర్షపాతం వివరాలు

ప్రజాశక్తి-కావలి: కావలి డివిజన్ లో గురువారం మండలాల్లో వర్షపాతం వివరాలిలా ఉన్నాయి. డివిజన్ లో మొత్తం వర్షపాతం 243.2 , జలదంకి మండలంలో 34.6మి. మీ, కావలి 48.4, బోగోలు 15.0,కలిగిరి 25.8, వింజమూరు 23.6,దుత్తలూరు 18.6,దగదర్తి 12.4 మి.మీ వర్షపాతం నమోదైంది. అల్లూరులో 10.2,విడవలూరు 27.4,కొడవలూరు 27.2 మి. మీ. వర్షపాతం నమోదు అయిందని ఆర్. డి. ఓ. కార్యాలయ వర్గాల వారు తెలిపారు.


మాట్లాడుతున్న ఎఒ

అందుబాటులో విత్తనాలు

ప్రజాశక్తి-విడవలూరు: రైతులకు సేవా కేంద్రాల నందు బిపిటి 5204, కె ఎన్ ఎం 1638 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని బుధవారం పార్లపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం ఏఓ వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన వర్షాలు భారీగా కురుస్తున్నా యని రైతులు జాగ్రత్తగా ఉండాలని వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు నారుమళ్లు వేయవద్దని రైతులకు కావలసిన వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు అరుణ ఎస్.కె తమీం అహ్మద్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



బచ్చా బాయ్ కుటుంబానికి భరోసా

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మైనార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చా బాయ్ అకస్మాత్తుగా గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గురువారం బుచ్చిరెడ్డిపాలెం ఖాజా నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి బచ్చా బాయ్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ నాయ కులుగా ఆయన ఎన్నో సేవలందిం చారని అటువంటి నాయకుడ్ని కోల్పోవడం పార్టీ జీర్ణించుకోలేక పోతుందని వెల్లడించారు. పార్టీ వ్యవహారాలలో చురుగ్గా ఉంటూ పలువురికి సేవలందించడంలో ఆయన ముందుండేవారని తెలిపారు. పార్టీ తరపున ఆయన కుటుంబాన్ని ఆదుకుం టామని భరోసా ఇచ్చారు. ఆమె వెంట ఖాజా నగర్ వాసులు, పలువురున్నారు.

నీటమునిగిన పంటలకు సూచనలు

ప్రజాశక్తి-మర్రిపాడు: తుపాన్ ప్రభావంతో కురిసినభారీ వర్షాలకు దెబ్బ తిన్న పంటలు నష్టపోకుండా తీసుకోవాల్సిన జాగ్రతల గురించి కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ డి. విజయ్ కుమార్ రైతులకు కింద తెలిపిన సూచనలు పాటించా లన్నారు. జిల్లాలో అక్కడక్కడ రైతులు వరి నారుమడి వేసిఉన్నారు. నీట మునిగిన నారుమడి నుంచి నీటిని వెంటనే బయటకు పంపేమార్గం చేసి, వర్షం ఆగిన తరువాత ఎదుగుదల కోసం 5 సెంట్ల నారుమడికి 1 కేజీ యూరియ 1 కేజీ పోటాష్ పైపాటుగా వేసుకోవాలన్నారు

విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-దగదర్తి: మండలం పరిధిలోని దామవరం మజిరా నైనా నారాయణపురం గ్రామంలో శ్రీ మాధవయ్య స్వామి దేవస్థానంలో నూతనంగా ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కావలి నియోజకవర్గ శాసనస భ్యులు కావ్య క్రిష్ణారెడ్డి గురువారం పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులతో కలిసి విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభం కార్యక్రమంలో పాల్గొని అనంతరం పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ప్రతిష్ట మహోత్సవంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టిడిపి నాయకులు శ్రీహరి నాయుడు, మారుబోయిన వేణుగోపాల్, గోపశాని శీనయ్య, డేగ అంకయ్య, పులి శ్రీనివాసులు, పులి సురేష్, గద్దగుంట మాధవరావు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...


ఆహార పొట్లాలు అందజేస్తున్న దాత

భోజనం పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని భోజనం పంపిణీ చేయడం జరిగింది.బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ 9వ వార్డులో కౌన్సిలర్ ఎర్రబల్లి శివ కుమార్ రెడ్డి ఆయన సొంత నిధులతో కో ఆప్షన్ సభ్యులు దస్తగిరి సమక్షంలో గురువారం గిరిజనులకు ఆహారం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ నాలుగు రోజులుగా వర్షాలతో తమ వార్డులోని గిరిజనులు పనులకు పోలేని స్థితిలో ఉంటారని తినేందుకు ఆహారం ఉండదని శివకుమార్ రెడ్డి పెద్ద మనసుతో రెండు రోజులుగా సుమారు 200 మందికి భోజనం అందించడం జరిగిందని తెలిపారు.

డిసెంబర్ లోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని లేఅవుట్ లో అసంపూర్తిగాఉన్న ఇళ్ల నిర్మాణాలను డిసెంబర్ లోపల పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ వేణుగోపాల్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంకా ప్రారంభించని లబ్ధిదారుడు మార్చి లోపు పూర్తి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇల్లు నిర్మాణాలకు రూ1,89,000 మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు.ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక సరఫరా కరెంటు మీటరు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శరత్, ఏపీఓ దయాసాగర్, ఇంజినీర్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-సంగం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని జెడ్‌పి సీఈఓ మోహన్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంపీడీఓ షాలెట్ తో సమావేశం నిర్వహించారు. వర్షాల నేపథ్యం లో గ్రామాలలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పంచాయతీలో పారిశుధ్య పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించామని తెలిపారు.ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.


ఎంఎల్ఎకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

వరద బాధితులకు చేయూత

ప్రజాశక్తి-కావలి: సమాజంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తమ వంతుగా చేయూత నివ్వడంలో విశ్వోదయ మొదటినుంచి ముందంజలో ఉంటుంది. ఇటీవల విజయవాడ పరిసరప్రాంతం లో సంభవించిన వరదల కారణంగా జరిగిన భారీ ప్రాణ,ఆస్తి,పంట నష్టాలకు చేయూతగా విశ్వోదయ విద్యాసంస్థలు గురువారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. ఈ విరాళాన్ని స్వచ్ఛందంగా విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, జవహర్ భారతి జూనియర్ కళాశాల, జవహర్ భారతి డిగ్రీ కళాశాల, జవహర్ భారతి నర్సింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సమకూర్చారు. ఈ చెక్కును జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పి.సుబ్రహ్మణ్యం నాయుడు ఎమ్మెల్యేకి అందజేశారు. వీరితో పాటు స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్.డాక్టర్.ఆర్.మాల్యాద్రి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శామ్యూల్ రాజ్, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీమతి బ్యూలా ,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ శ్రీ.పి.నాగేశ్వరరావు , ఎస్ కె అయాబ్ అహ్మద్, డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ కె.బ్రహ్మానందం తది తరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి: ఆద్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కావలి నియోజవర్గ శాసనసభ్యులు వెంకట కృష్ణారెడ్డి సూచనల మేరకు వ్యవస్థాపకులు బెజవాడ ప్రసన్నకుమార్ సహకారంతో శివరామ సుబ్బయ్య కాలనీ లోగురువారం తుపాన్ కారణంగా నీళ్లు గుడిసె ల్లోకి వెళ్లిపోయి, వంట చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని అక్కడ ఉన్న ప్రజలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో 38వవార్డు ఇన్‌ఛార్జి బెజవాడ రవీంద్ర, కూరపాటి శ్రీనివాసులు, తాత వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.